ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, మార్చి 3, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- II నంబరు -- 3

శక సంవత్సరం - 1932, ఫాల్గుణం - 12

## THURSDAY, THE 3rd MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—II No. - 3**

***12 - Phalgun, 1932 - S.E.***

#

శాసనసభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : తొమ్మిదవ రోజు)**

**గురువారం, మార్చి 3, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

---------

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(టిడిపి సభ్యులు కొంతమంది తమ తమ సీట్లలో నిలబడి జై ఆంధ్ర, జై జై ఆంధ్ర, రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి అంటూ నినాదాలు చేయసాగారు. )

MR. DEPUTY SPEAKER: Please resume your seats. Let me complete the adjournment motions.

1. The Adjournment Motion given notice of by Sri K. Sambasiva Rao garu and others regarding the reported remarks of the Union Home Minister on 1.3.2011 is disallowed.

2. The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need to discuss the reported remarks of the Union Home Minister is disallowed.

3. The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the delay in implementation of minimum wages for the contract workers in the Municipalities and regularization of their services is, also, disallowed.

(Interruptions)

All the adjournment motions are disallowed. Now, let us move with the business of the House. Q. No. 3603.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (నగరి) (మైకు లేకుండా): సమైక్యఆంధ్రకు సంబంధించి రెజల్యూషన్ పాస్ చేయండి. ఈ రాష్ట్రాన్ని కాపాడండి.

(సిపిఐ సభ్యులు కొంతమంది ''పార్లమెంట్ సమావేశాలలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలి'' అనే ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. DEPUTY SPEAKER: Please sit down. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని మీరే అన్నారు. మన సమావేశాలు మనం ఎందుకు సజావుగా జరుపుకోకూడదు? ఈ అంశం కూడా చర్చించాలి కదా. Let us move with the business of the House. Let us move with the business of the House.

(Interruptions)

(టిడిపి సభ్యులు కొంతమంది " శ్రీ కృష్ణ కమిటీ నివేదికపై నిర్ణయం తీసుకుని రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి, రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి – తెలుగుజాతిని చీల్చకండి" అనే ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

Yes. Let us avoid such things. Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఈ రోజు వారు లేవనెత్తిన అంశాని కి సంబంధించి, శ్రీ కృష్ణ కమిటీ యొక్క రిపోర్టు కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉంది. కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్న అంశాన్ని గత పది రోజుల నుండి అనేకసార్లు సభ దృష్టికి తీసుకువస్తున్నారు. సభకు సంబంధించి అనేక ప్రశ్నలు సభలో చర్చించాలని పదే పదే కోరుతున్నాము. ప్రతి రోజు అప్పీల్ చేస్తున్నాము. ఈ రోజు కేంద్ర ప్ర భుత్వ పరిశీలనలో ఉన్న అంశం విషయంలో అక్కడ లోక్‌సభలో కూడా ఆందోళన నడుస్తోంది. అటువంటి తరు ణంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శాసన సభలో వారు చెప్పే అంశాన్ని చర్చించుకునే అవకాశం ఉంది. ఈ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు, వేరే ప్రాంతాలకు చెందిన సమస్యలను సభ ముందుకు తీసుకురావడా నికి ఆస్కారం ఉంది. ఆ విధంగా అందరూ చర్చలో పాల్గొని సభను ముందుకు తీసుకుపోయే కార్యక్రమాన్ని చేయమని కోరుతున్నాను. ధూళిపాళ నరేంద్రకుమార్ గారు సభకు స్వేచ్ఛగా వస్తున్నారు, వెళుతున్నారు. ఈ రోజు ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఉంటే వారు సభకు రాలేకపోయేవారు. ఇబ్బందిగా ఉండేది. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటుంది. ఎక్కడైనా ఇబ్బంది వస్తే దానిని ఏ విధంగా అధిగమించాలో కూడా ఆలోచన చేస్తున్నాము. అందరూ సహకరించాలని గౌరవ ప్రతిపక్ష సభ్యులను మరొక్కసారి కోరుతున్నాను. సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక రోజులుగా ఉన్న స్థంభనను విడతీయాలి. పార్లమెంట్ నడుస్తోంది. అక్కడ కూడా వివిధ కోణాల్లో సభ్యులు తమ ఆందోళన చేస్తున్నప్పటికీ పార్లమెంట్ నడుస్తోంది. మన శాసన సభను నడపవలసిన బాధ్యత గౌరవ శాసన సభ్యులందరికీ ఉంది. చాల మంది సీనియర్ శాసన సభ్యులు ఉన్నారు. ఈ విషయాన్ని ఆలోచన చేసుకుని సభ సజావుగా జరగడానికి మీరందరూ సహకరించాలని మరీ మరీ కోరుతున్నాను.

శ్రీ కె. సాంబశివరావు (కొత్తగూడెం) : సభ అంతా ఖాళీగా ఉంది.

MR. DEPUTY SPEAKER: Please hear me. సభా సమయాన్ని వినియోగించుకోమని మంత్రి గారు కోరుతున్నారు. This is not proper. This is not proper.

(Interruptions)

శ్రీ ధూళిపాళ నరేంద్రకుమార్ (పొన్నూరు): సామాన్యులు బ్రతకలేకపోతున్నారు. ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఈ రాష్ట్రంలో పరిపాలన ఉందా? ఇష్టం వచ్చినట్లుగా పేట్రేగిపోతుంటే ప్రభుత్వం చూస్తూ ఉంది.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సభ నడుపుకునే పరిస్థితి ఉందా? ప్రభుత్వం ఉందా అనిపిస్తోంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌: మనం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా? సభా గౌరవం పెంచేలా మాట్లాడాలి. కాని మనలను మనం కించపరిచే విధంగా మాట్లాడితే ఎలా?

SRI G. KISHAN REDDY: Sir,

MR. DEPUTY SPEAKER: On what Kishan Reddy garu?

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఈ రోజు ఎంతోమంది శాసనసభ్యులు సభకు రాకుండా బయట ఉంటామని బహిరంగంగా చెప్పినప్పుడు ఏ ప్రాతిపదికన ఈ శాసనసభ జరుగుతుంది? దీనికి ఐడెంటిటీ ఏముంది? దీనిని పట్టించుకోవలసిన అవసరం ఉంది.

MR. DEPUTY SPEAKER: The rules are very simple. You can check up the rules. The rules are very simple. Please go through the rule book. The rules are very clear as to how to run the Assembly. I request all the Members to co-operate. Let us go with the business of the House. There are several important questions today. Let us take up the Question-Hour.

(At this juncture, some of the Hon'ble Members belonging to TDP rushed to the Podium.)

Please go back to your seats. పోడియం దగ్గరకు రావడం హాబిట్ చేసుకోకండి. దయచేసి పోడియం వద్దకు రాకండి. మీ అభిప్రాయం, మీ నిరసన మీ స్థానాల వద్ద నుండి తెలియచేయండి. Please go back to your seats. Please go back to your seats. Please go back to your seats.

(కొంతమంది టిడిపి సభ్యులు ''సమైక్య ఆంధ్ర వర్ధిల్లాలి, జై సమైక్య ఆంధ్ర, జై సమైక్య ఆంధ్ర , శ్రీ కృష్ణ కమిటీని వెంటనే అమలు చేయాలి, రాష్ట్రాన్ని ముక్కలు ముక్కలుగా చేయవద్దు '' అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

Please go back to your seats. Please go back to your seats. Please go back to your seats. Very important Urdu question is there. Today Q. No. (3) is on Urdu language and it is very important.

(ఈ దశలో సిపిఐ సభ్యులు పోడియం వద్దకు వచ్చి '' పార్లమెంట్‌లో తెలంగాణాపై వెంటనే బిల్లు పెట్టాలి '' అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

Do not flare up the emotions. Let us control the emotions. Let us facilitate in running the House properly. సభ జరిగేలా అందరూ సహకరించాలి. ఎమోషన్స్ పెంచేలా ఎందుకు మాట్లాడతారు? సాంబశివరావు గారూ, మీరు చెప్పే అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించమంటే ఇక్కడ ఎందుకు?

Minister for Legislative Affairs, please make an appeal.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశానికి సంబంధించి అన్ని పార్టీల వారు తమ అభిప్రాయాన్ని తెలియచేయాలని గౌరవ కేంద్ర హోమ్ మంత్రి గారు కోరారు.

అక్కడ వారి అభిప్రాయాలను తెలియజేయాల్సిన ప్రజాస్వామికమైన బాధ్యత వారిపైన ఉంది. ముందు అభిప్రాయం తెలియజేయండి, తర్వాత ప్రజాస్వామ్య పద్ధతిలో డిమాండ్ చేయండని, కేంద్రం కూడా ఏమి ఆలోచన చేయాలనే దృక్పథంలో ఉన్నప్పుడు ఆయా పార్టీలకు సంబంధించిన అభిప్రాయాన్ని తెలియజేయాల్సిన ప్రధానమైన ధర్మం వారి పైన ఉంటుంది. మా పార్టీకి సంబంధించి మేం కూడా మా అభిప్రాయాన్ని తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నాం. బాధ్యతాయుతంగా వారి అభిప్రాయాన్ని తెలియజేయకుండా ఈ రోజు ఈ విధంగా సభను అడ్డుకొనే కార్యక్రమం చేస్తున్న తరుణంలో మరొకసారి వారికి కోరుతున్నాను. ఈ రోజు మన సభను సజావుగా జరుపుకొనేందుకు మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

("జై సమైక్యాధ్ర, జై జై సమైక్యాంధ్ర" అని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: Do not do that. Please do not do that. If it is going to make an appeal to the House I am going to give. Do not flare up the emotions. You are all senior Members and party leaders and you should make appeal in running the House. దయచేసి సభ జరిగేట్లు అందరూ ప్రయత్నించండి.

(అంతరాయం)

శ్రీ వి.రామకృష్ణబాబు (విశాఖపట్నం) (మైక్ లేకుండా) : తెలుగుజాతిని చీల్చకండి.

("జై సమైక్యాధ్ర, జై జై సమైక్యాంధ్ర" అని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: Please go back to your seats. Please go back to your seats. I have told repeatedly. Please. This is the forum to discuss.

("తెలుగుజాతిని ముక్కలు ముక్కలుగా చేయవద్దు" అని నినాదాలు చేయసాగారు)

("చీల్చవద్దు, చీల్చవద్దు, తెలుగు జాతిని చీల్చవద్దు" అని నినాదాలు చేయసాగారు)

MR. DEPUTY SPEAKER: The Government has made an appeal in running the House and to restore calm and dignity of the House so that we can run the House and take up the business.

(Interruptions)

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఆయన మనందరికీ అప్పీల్ చేశారు. సభ సజావుగా జరిగేందుకు తీసుకోవలసిన చర్యల గురించి ఆయన అప్పీల్ చేశారు.

("తెలుగు జాతి మనది, నిండుగ వెలుగు జాతి మనది" "జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర" అని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: I request all the leaders of the parties to make efforts to run the House. All of you should make efforts to run the House. మీరందరూ దయచేసి సహకరించాలి. What is this?

(అంతరాయం)

అవునండీ, ఇదే అంశంపైన చర్చిద్దామని ఎన్నో సార్లు చెప్పాను కదా! ఇపుడు ఎందుకండీ? What is this? గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చలో అన్ని అంశాల గురించి మాట్లాడమని చెప్పాను. బడ్జెట్‌పై జరిగే సాధారణ చర్చలో మీరందరూ దేన్ని గురించి ప్రస్తావించాలని అనుకుంటున్నారో, వాటిని ప్రస్తావించమని చెప్పాను. Why don't you use the opportunity? ఈ అంశాలన్నింటి పైన మీరు దానిలో మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు (మైక్ లేకుండా) ః ఆ వాతావరణం ఉందా? గవర్నర్ స్పీచ్ మీద మాట్లాడే వాతావరణమే లేదు. మైక్ ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER: If all floor leaders are willing to express their opinion and co-operate in running the House then I am willing to give you mike. You assure that if you want to appeal to run the House then I will give you mike. All of you want to make appeal to run the House?

శ్రీ డి.నరేంద్రకుమార్ (మైక్ లేకుండా) ః మేం ఏమి మాట్లాడాలో మీరు చెబితే ఎలా సార్? మాకు మాట్లాడే హక్కు లేదా?

(భాజపా సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డిచే అంతరాయం)

MR.DEPUTY SPEAKER: All of you want to appeal to run the House properly?

(Interruptions)

All the adjournment motions are disallowed. I will be happy if you make appeal for running of the House. If all the Members assure that they will make appeal for running of the House I will give mike. If all the Members co-operate and make sure that they will make appeal to run the House in a smooth manner I will give mike.

(Interruptions)

All the adjournment motions are disallowed.

(Interruptions)

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 9.15 A.M)

ఉ.10.30

(The House re-assembled at 10.35 AM with the Hon'ble Deputy Speaker in the Chair)

....

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(The very moment the House re-assembled, the House plunged into pandemonium with the Hon'ble Members belonging to TDP surrounding the Podium and echoing with slogans like 'Jai Samaikyandhra'.)

MR. DEPUTY SPEAKER: All the questions are postponed. మన ప్రధాన బాధ్యత గురించి మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. Legislators we are supposed to first legislate. We have to run the House. సభను జరుపుకుంటే అనేక అంశాలపైన మీరు చర్చించుకోవచ్చు. ఈ అంశం పైన కూడా చర్చించుకోవచ్చు.

(పోడియం వద్ద ఉన్న టిడిపి సభ్యులు "శ్రీకృష్ణ కమిటీ నివేదికపై నిర్ణయం తీసుకుని రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి" "రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి తెలుగు జాతిని చీల్చకండి " అని రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ "జై సమైక్యాంధ్ర " అని నినాదాలు చేయసాగారు)

(ఈ సందర్భంలో సిపిఐ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి " పార్లమెంటు సమావేశాల్లో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలి – సిపిఐ " అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డును ప్రదర్శించసాగారు)

Please don't display any Exhibits in the House. Please don't display any Exhibits in the House. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లండి. మీ నిరసనను అక్కడ నుంచి తెలుపుకోండి. దయచేసి పోడియం వద్దకు రావద్దు. Please don't come towards the Well. Please go back. Please go back to your seats.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యుల " జై సమైక్యాంధ్ర " నినాదాలు కొనసాగింపు– సభకు తీవ్ర అంతరాయం)

శాసన సభ్యులుగా మన ప్రధాన బాధ్యత శాసన సభలో మనం చర్చించుకోవాలి. చర్చకు కూడా మీరు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? We should all contribute toward the House running smoothly. తగిన సమయం మీకు కేటాయిస్తాను, మీరు మాట్లాడండి.

(నినాదాల కొనసాగింపు)

This is not proper. This is not proper. Please go back to your seats. Please resume your seats. I request all the Members to co-operate.

(Slogans continued)

This is not proper. మీరు పోడియం వద్దకు వచ్చి ఇట్లా చేస్తే ఎలాగ? మనం సభను కూడా గౌరవించుకోవాలి.

No. We should not do like that. దయచేసి మీరు సహకరించండి. శాసన సభ గౌరవాన్ని, మర్యాదను కూడా మనం కాపాడుకోవాలి. దయచేసి మీరు పోడియం వద్ద నినాదాలు చేయడం సబబు కాదు. దయచేసి సహకరించండి. బడ్జెట్ పైన చర్చ మొదలు పెట్టి ఈ అంశాల పైన మాట్లాడండి. మీ నాయకులను మాట్లాడమనండి. అందరూ మాట్లాడండి.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు " జై సమైక్యాంధ్ర " నినాదాల కొనసాగింపు – సభకు తీవ్ర అంతరాయం)

This is not proper. I request all the Members once again. This is not proper. ప్రతి ఒక్కరూ ఒక స్టాండ్ తీసుకుని మాట్లాడితే సభ ఎట్లా జరుగుతుంది చెప్పండి? మీరన్నా సహకరించాలి.

(నినాదాల కొనసాగింపు)

I am in a very helpless situation in spite of the fact that I am doing my best. I request all the Members once again. Please co-operate. దయచేసి సహకరించండి. సభను నడుపుకోవడానికి సహకరించి మీరందరూ మాట్లాడండి.

(నినాదాల కొనసాగింపు – అంతరాయం)

**ఉ.10.40**

(పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులు "జై సమైక్యాంధ్ర ....... జై జై సమైక్యా ంధ్ర ..... " అంటూ గట్టిగా నినాదాలు కొనసాగిస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

I request all the Floor Leaders to come to my chambers for a meeting. House is adjourned for half-an-hour.

(The House then adjourned for half-an-hour at 10.41. A.M.)

మ.12.10

***(After the break, the House re-assembled at 12.16 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)***

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

( సభ ప్రారంభం కాగానే కొందరు టీడీపీ పార్టీ సభ్యులు పోడియం వద్దకు దూసుకొని వచ్చి ... జై సమైక్యాంధ్రా .. జై జై సమైక్యాంధ్రా.. అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ – శ్రీ కృష్ణ కమిటీ నివేదికపై నిర్ణయం తీసుకొని రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి... అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

MR.DEPUTY SPEAKER: I have tried to resolve the situation at the Floor Leaders' Meeting and despite all efforts and repeated appeals to all the parties, we are not able to come to a solution. It is very unfortunate. I am appealing to all the Members once again to please resolve the situation and let the House come to order. Let us transact the business of the day.

(అంతరాయం)

గౌరవ సభ్యులందరికీ నేను మనవి చేసేదేమంటే, ప్రజలు మనల్ని ఎన్నుకున్నది మనం శాసన సభలో చర్చించడం కోసమండీ. అది దయచేసి మీరు మర్చిపోకండి. మనలో ప్రతి ఒక్కరం కూడా మన నియోజక వర్గాలలో ఉన్న సమస్యల గురించి, రాష్ట్రంలో ఉన్న సమస్యల గురించి మాట్లాడుకోవచ్చు. ఈ సమయాన్ని మీరు ఉపయోగించుకోండి.

(అంతరాయం కొనసాగింది)

ఫ్లోర్ లీడర్స్ మీటింగులో సభను సజావుగా జరుపుకునే విధంగా అందరు కృషి చేయాలని, తోడ్పడాలని గౌరవ సభ్యులందరికీ, పార్టీ నాయకులందరికీ నేను మనవి చేశాను. అయినా అది ఏ మాత్రం ఫలించలేదు. హౌసు జరుగుతున్న తీరు చూస్తుంటే చాలా బాధాకరంగా ఉంది.

(అంతరాయం కొనసాగింది)

It is unfortunate. This is not proper. Let us stop this. దయచేసి మీరందరూ కూడా సహకరించండి. Please go back to your seats. I am appealing to all the Members to please go back to your seats.

(అంతరాయం కొనసాగింది)

దయచేసి శాసన సభను జరగనివ్వండి. సభ జరిగే విధంగా అందరు తోడ్పడండి. ప్రజా సమస్యల గురించి శాసన సభలో మీరు చర్చించండి. ఈ విధంగా మనం సమయాన్ని వృధా చేసుకుంటే, ఏమి ప్రయోజనం చెప్పండి.

(అంతరాయం కొనసాగింది)

శాసన సభ జరిగే విధంగా సభ్యులందరికీ బాధ్యత ఉండాలండీ.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 12.18 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 4th March 2011)